# బాపట్ల - టు - బెజవాడ

రైలు నడుస్తూంటే మనలో ఉండే ప్రాణవంతము లైన పదార్థాలన్నీ కూడా కదిలి మనకు ఉత్సాహాన్నిసంతో షాన్ని కలుగజేస్తాయి.

అందుకనే రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు ఎక్కు మాట్లాడుతాము. కొత్తస్నేహాలు ఏర్పడటాని కిరైలు ప్రయా ణాలు ఎక్కువగా తోడ్పడుతవి.

ఇద్దరు పండితులు మాపెట్టెలో ఎదురెదురుగాకూర్చు న్నారు. ఏదో భాషావిషయకమైన చర్చజరుగుతూ ఉంది. రైళ్ళు ఇల్లాగ కిక్కిరిసిపోవడానికి కారణాలు ఏమైంది చర్చిస్తున్నారు ఒకమూల. కొందరు ఎన్నికలను గురించి, చర్చ జరుపుతూ ఉన్నారు. ఆ చివరబెంచీమీద వాళ్లు,హిట్లర్ స్టాలిన్ చర్చిల్ అన్నమాటలు ఉపయోగిస్తూ రాజకీయాలు కామాలు మాట్లాడు కొంటున్నారు.

ఒక బెంచీమీద ఒక బట్టతలఆయన కూర్చున్నాడు. ఆయనకు ఎదురుగా ఒకఅమ్మాయీ ఒకపిల్లవాడూఉన్నారు ఆపిల్లవాడికి అయిదారుయేండ్ల వయస్సు ఉంటుంది. వాడు ఆబట్టతలవంక ఆశ్చర్యంగాచూచి వాళ్ళమ్మను బుగ్గా బుగ్గా పొడిచి, 'అదేమిటి! ఆయనతలకాయ అట్లాఉందేమే అమ్మా' అని విసుగులేకుండా అడుగుతున్నాడు. పాపంఆఅమ్మాయి వాడినోరు గట్టిగామూసింది.ఆపిల్లవాడుతన్నుకొన్నాడువాళ్ల అమ్మవదిలేసింది.వదిలివేయడంతోనేమళ్ళీ ఆప్రశ్నఅడిగాడు,

ఆయన తలమీద ఒక్క వెంట్రుకైనా లేకపోవడం వాడి ప్రాణానికి అతి విచిత్రంగాఉంది. వాడుపుట్టిపెరిగినతరువాత అంత విచిత్రాన్ని ఎప్పుడూ చూచి ఉండడు. ఆ తలఒకసారి ముట్టుకోవలెననీ, వీలైతే చంకనపెట్టుకొని ఇంటికి తీసికెళ్ళి దానితో ఆడుకోవలెనని వాడికి ఊహలు కలిగిఉంటై. కాని వాళ్ళ అమ్మ వాడినోరునొక్కి అదిమిపెట్టి ఉంచుతూఉన్నది.

సరిగ్గా నాముందున్న ఈ ఇద్దరు పండితులూ భాషా విషయక చర్చ బాగా సాగిస్తున్నారు. ఒకచిన్నమాటనుఎట్లా ఉచ్చరించాలె అన్న విషయంపై ఆ యిద్దరూ పెద్ద తగాదా పెట్టుకొన్నారు.

'మధ్యాహ్నము' అన్నశబ్దము ఉచ్చరించటంఎల్లాగూ అని ప్రశ్న. అక్కడ హాక్రిందనాఒత్తు ఉన్నా నాక్రింద హా ఒత్తు ఉన్నట్టుగాపలకాలనిఒకాయన. హాక్రిందా నాఒత్తుఇచ్చి నాక్రింద హాఒత్తు ఇచ్చినట్లు పలకటం ఏమిటీ, ఇదెక్కడి అన్యాయం, అంటాడు మరో ఆయన. ఈ విషయంమీద వాదన పెరిగిపోయింది.

* మధ్య+అహ్నము=మధ్యాహ్నము అయింది. హా క్రింద నా ఒత్తు ఇచ్చినట్లే పలకాలంటాడు ఈ పండితుడు.

ఆ పండితుడు అల్లాగ పలకటానికి వీల్లేదు అంటాడు. హాను ఉచ్చరించటం కష్టమై, మధ్యః+అహ్నము., మధ్యాహ్నము, మధ్యానహము, మధ్యాన్హము అయిందీ అంటాడు. ఆయన వ్యాకరణం ప్రమాణం అంటాడు. ఈయన జన వాక్యం ప్రమాణం అంటాడు.

---

* సవర్ణ దీర్ఘసంధి.

ఈయన తన వాదాన్ని నిలబెట్టుకొంటానికిఅయిదుకారణాలు చూపాడు.

కాని వ్యాకరణరీత్యా ఆయన వాదనఏ మాత్రం నిలవలేదు. భాషా పరిణామ శాస్త్రంలోనుంచి అవతలఆయన పదకొండు సూత్రాలు వల్లించాడు తన వాదననిలుపుకొంటానికి.

ఈ గొడవఏమిటో ఎవరికీ అర్థంకావటంలేదు. ఆయన గొంతెత్తి మాట్లాడడము మొత్తంమీద చాలా తమాషాగానే ఉంది.

చివరకు ఏమైంది అంటేఈయన చూపినఅయిదు కారణాలు, ఆయన చూపిన పదకొండు కారణాల ముందూ, ఎందుకుపనికిరాకుండా ఎగిరిపోయినయ్. అర్థంకాక పోయినా ఒకరి వాదననిలిచిందని, ఒకరివాదన నిలబడలేక పోయిందనీ నేను ఎట్లా గ్రహించిగలిగినానని సందేహ పడనక్కరలేదు. నాకు వచ్చిన తర్కశాస్త్రువల్ల ఆవిషయంలో ఒక నిర్ణయానికి రాగలిగాను. తర్కశాస్త్రరీత్యా అయిదుకంటే పదకొండు పెద్ద. అందుకని (గట్టివి) పదకొండు కారణాలు మద్దతుగల వాదనకే జయము కలిగింది అనుకోటంలో తప్పు ఏమీలేదు.

ఒక వస్తువు రెండవదానికంటే పెద్దదైనపుడు, రెండవదానితో సమానమైన వస్తువుకంటే మొదటిదానితో సమానమైన వస్తువు పెద్దది.

---

When one thing is greater than another, that which is equal to the first is greater than that which is equal to the second.

అయితే మొత్తంమీద వైయ్యాకరణికి చాలా కోపం వచ్చింది. భాషా తత్వవేత్తకుకూడా మంచి కోపంవచ్చింది. తెనాలిస్టేషను వచ్చిందాకా కూడా ఇల్లాగ వాద ప్రతివాదాలు పెరిగిపోయినయ్. ఆ స్టేషనులో మధ్యాహ్న పండితుడు దిగి పోతూ మధ్యాన్హ పండితుడివైపు కొరకొర చూసి పోయినారు. మధ్యాన్హపండితుడు, ఆయన దిగిపోవటంతో నేతలుపు తాప్న బిగించి వేశాడు కోపంతో.

ఇంతలో రాజకీయాలు మాట్లాడుతూఉన్నచోట కాస్త ఘర్షణ సాగింది. అక్కడ మాటలు ఇల్లాగ నడిచినయ్.

'హిట్లర్ లోకాన్ని అంతా జయించాలని ఆశపడ్డాడు. అందుకనే అల్లాగ అతః పాతాళానికి పడిపోయాడు. స్టాలిన్ అలాగ కాదు.'

'అదేమన్నమాటలెండి! ఇప్పుడు స్టాలిన్ మట్టుకు ఏం జేస్తున్నాడు? కమ్యూనిస్టులను ప్రతిదేశంలోనూ లేవదీశాడు. వాళ్ళు అన్నిదేశాలలోనూ తయారైనారు. వాళ్ళద్వారా తన పలుకుబడిని వృద్ధిచేసుకోవాలెనని చూస్తున్నాడు.'

'కమ్యూనిస్టులను అతనేమీ లేవదీయటంలేదు. వాళ్ళే లేస్తున్నారు.'

'మరి ఎట్లా పుట్టినై కమ్యూనిష్టు ఉద్యమాలు ? వీటి వెనకాల స్టాలిన్ చెయ్యివుండి తీరాలె!'

అలా అనడం చాలా అసమంజసంగా కనపడ్డది ఇవ తల ఆయనకు. చాలా విసుగుతో ఇలా అన్నాడు.

'రష్యాలో ఒక చక్కని ప్రభుత్వంఏర్పడ్డదనీ అల్లాంటి ప్రభుత్వంలో ప్రజలంతాసుఖంగాజీవిస్తారనీ.గట్టినమ్మకంగల

వాళ్లే కమ్యూనిస్టులు అవుతున్నారు. కాని వాళ్ళనందరినీ స్టాలిన్ పురికొల్పుతూ ఉన్నాడు అనడం అన్యాయం. సాయం చేయడానికి వస్తే ఎంతమందికని సాహాయ్యం చేయ గలదు? అది సాధ్యమా?'

ఇంతవరకూ ఊరుకొన్న ఆయనఒకడురష్యారాజనీతిని ఇంకో విధంగా సమర్థించినాడు. అదో చిన్న ఉపన్యాసం. మాటలు ఒత్తి పలుకుతూ, పళ్ళు బిగిస్తూ, చేతులు ఆడిస్తూ ఆయన అన్నాడు.

'ఎక్కడైతే, ఏప్రదేశంలో ఐతే, ఏదేశంలో అయితే, ఏఖండంలో అయితే, ప్రజలు, నోరులేని మూగప్రజలు,బాని సత్వంలో ఉండి దాస్యశృంఖలాలను తెంచివేసిస్వేచ్ఛకోసం స్వాతంత్ర్యంకోసం ప్రయత్నాలు ప్రారంభిస్తారో, ఆయా దేశాలలో, ఆయా ప్రజా సమూహానికి దాస్యవిముక్తి కలి గేందుకు రష్యా పూనుకొంటుంది. తత్ ఫలప్రాప్తికై సర్వ ప్రయత్నాలూ చేస్తుంది? ఇందులో తప్పేమిటి? ఇందులో దుర్మార్గంఏముంది?నీతిబాహ్యమైనపనాఇది?ధర్మవిరుద్ధమా?'

ఈభీకరగర్జనలువిని ఎవ్వరూమాట్లాడలేకపోయినారు. ఒక్కడునోరెత్తలేకపోయినాడు. చాలామందికిభయంవేసింది. భయపడిపోయి అంతా ఊరుకొన్నారు.

కాని ఒక్కమెల్లకన్ను ఆయనమటుకు ఈవిషయాన్ని అంగీకరించ పెద్దగా అరిచాడు.

'ప్రజలందరూ సుఖంగా ఉండాలనీ స్వేచ్ఛ అనుభవించా లనీ కోరేది ఇగ్లండుకాని రష్యాకాదు. చర్చిల్ కు అలాంటి

ఖావాలు ఉన్నాయి అనండి ఎవరైనా నమ్ముతారు. పదిమంది మెచ్చుకోదగిన మాట అది! అంతేకాని రష్యా ఏమిటి? ప్రపంచ కళ్యాణానికై పాటుపడటం ఏమిటి? దాస్యవిముక్తికై రష్యా ఏమిటీ—కృషిచేయటం ఏమిటి? వట్టిమాట! స్వేచ్ఛ అన్నమాట అసలు ఇంగ్లండులో పుట్టింది.'

'ఓస్ చర్చిల్ మహా పెద్దసహాయం చేస్తున్నాడు కామాలు దాస్యంలో ఉన్నవాళ్ళకు?'

'ఆ, చేస్తున్నాడు. అపారమైనకృషి చేస్తున్నాడు. అబద్ధమనితోస్తే, అట్లాంటిక్ చార్టరును అడుగు?'

'అదొక అబద్ధ ప్రబంధము!'

'నీదొక అసందర్భ ప్రలాపము.'

శఫాశఫా ఇలాగ అనుకొని వీళ్ళిదరూఊరుకున్నారు ఆ తరువాత పెట్టెలో వున్నవాళ్ళంతా మాట్లాడారు.చర్చిల్ స్వాతంత్ర్యానికై పోట్లాడుతున్నమాట నిజం!' అన్నాడు ఒకాయన. 'ఛా, ఛా, వట్టిమాట. అసలు రహస్యం మీకు తెలియదు. చర్చిల్ చిన్నజాతులకుఇనుపసంకెళ్లువేస్తున్నాడు అన్నాడు ఇంకొకాయన. 'రైట్ అదీ సంగతి. రష్యాఒకటే మానవస్వేచ్ఛకై ప్రయత్నిస్తున్నది,' అనిమరొకరు.మొత్తం మీద పెట్టెలో ఉన్నవాళ్ళలో, సగంమంది స్టాలిన్ వైపు,సగం మంది చర్చిల్ పక్షం వహించారు. దానితరువాత తీవ్రమైన వాదన జరిగింది.

చర్చిల్ పార్టీవారు అంటే మన మిత్రమండలివారు,ఈ వాగ్యుద్ధంలో మొదట బాగా పురోగమించారు. పిడుగులు

కురిపించారు.శత్రుమండలివారు ఇతోధికంగాతిరోగమించాల్సి వచ్చింది.

తమాషా ఏమిటంటే ఆ పెట్టెలోనేకొందరు ఏపార్టీకి చెందకుండా ఉన్నవాళ్ళు ఉన్నారు. ఈ యుద్ధములో ఎవరికి కాస్త జయముకలుగుతున్నదనితోస్తే వారితోచేరి రెండో పార్టీ వారిని చూచి నవ్వటమే వీరిపని. ఈ తంతు అంతులేకుండా పొయ్యేదేకాని ఒక ఆసామికి ఈ గొడవంత చూస్తే చాలా చికాకు గలిగిందోఏమో,పెద్దగానేకేకపెట్టాడు. 'ఎందుకయ్యా ఇదంతాను. నేనొక్కమాట చెబుతాను వినండి.'

అంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు.ఆనిశ్శబ్దతనుబద్దలు చేస్తూ అన్నాడు, 'చర్చిల్ వట్టి అబద్ధాలకోరు!!'

ఈమాట అనీ అనటంతోనే, స్టాలిన్ పరమదొంగ'అని ఎవరో పొలికేకపెట్టారు దానికి జవాబుగా!

ఈ కేకలువిని అంతా నవ్వారు.

ఈ కేకలతో తనవాళ్ళకందరికి తలవంపులైనట్లుతలచి ఆ బట్టతలఆయన చాలాఈసడింపుగాఅన్నాడు'వెధవచర్చిల్ పోనిద్దురూ' అని.

ఎదురుగా ఉన్న మెల్లకన్ను ఆయనచుట్టనోట్లోనుంచి తీసి తుబుక్కున ఉమ్మేసి 'వెధవస్టాలిన్ పోనిద్దురూ'అన్నాడు ఠపీమని దెబ్బకుదెబ్బ కొట్టినట్లు!!.

అందరూ ఊరుకొన్నారుకాని ఈ ఇద్దరికీవాదన పెరిగి పోయింది. ఠపా, ఠపామని గుండ్లు పేలినట్లు మాటలు పడి పోయినయ్. ఆ తరువాత సంభాషణ ఇట్లా జరిగింది.

11)

'స్టాలిన్ వట్టి దుర్మార్గుడు'

'చర్చిల్ వొట్టి దుర్మార్గుడు!'

'స్టాలిన్ పక్కా దొంగ'

'చర్చిల్ రెండుపక్కల దొంగ'

'మాటలు మిగులుతున్నావ్ సరిగ్గా రానీయ్'

'నీవే సరిగ్గా రానీయ్'

'ఆ వెధవస్టాలిన్‌ను, పట్టుకొని ఏదోలోక కళ్యాణం అనీ, రుధిరజ్వాలలనీ, అంటే నాకు ఒళ్ళు మండిపోతుంది.'

'ఆ చవటచర్చిల్‌ను పట్టుకొని వాడేదో మానవ సౌభాగ్యానికి పాటుపడుతున్నాడనీ, స్వేచ్ఛఅనీ. దాస్యవిముక్తిఅనీ అంటే నాకూ ఒళ్లు భగ్గుమంటుంది. వాడో వెధవన్నర!'

'ఇంక చాల్లే ఊరుకోవయ్యా!'

'ఏమిటయ్యా ఊరుకునేది' ఎందుకు ఊరుకోవాలే ? మహా దబాయిస్తున్నావే? నిజం మాట్లాడటానికి భయం ఎందుకూ ?

'గట్టిగా చెబుతున్నాను విను, చర్చిల్ ఒట్టి బడాచోర్ అంటే పెద్ద దొంగ'

'స్టాలిన్?స్టాలిన్ వట్టిలఫంగుఅంటే పెద్ద దుర్మార్గుడు.'

రోషాలు పెరిగినయ్.

సిగ్గులేకపోతేసరి నోరుమూయవోయ్' అన్నాడుమెల్ల కన్నఆయన. నువ్వునోరుమూయ్—వెధవయ్యఅన్నాడు బట్ట తలఆయన అనిచెయ్యి ఎత్తాడు. చూస్తూ ఉండగానే ఒకరి మీద ఒకరు కలియ బడ్డారు. స్టాలిన్ పార్టీవారు అంతా తే

చారు. నానా గొడవగా ఉంది. అంతా మాట్లాడుతున్నారు ఒకరిమాట ఒకరు వినిపించుకోవటం లేదు.

ఇంతలో ఒకపెద్దమనిషిలేచి 'అయ్యా, తమకు ఐక మత్యం లేకపోవటం ఎంత విషాదకరమైన విషయము' అనీ గొంతెత్తి పెద్ద పొలికేకలు పెట్టాడు.

ఆ కేకలువిని ఎక్కడివాళ్లుఅక్కడేగప్చిప్గాచతికల బడ్డారు. రోషాలూ, కోపాలూ, నిమిషంలోకి చల్లారినయ్.

అంతా ఆ క్రొత్త వ్యక్తివంకవిచిత్రంగాచూస్తున్నారు. అంత పెద్ద పోట్లాటా నీటిబుడగలాగా అణిగిపోయింది.

ఆ క్రొత్తమనిషి నుంచుని ఒకచిన్న ఉపన్యాసంఆరం భించాడు. వేసుకొన్నవి కొద్దిగా మాసిన చౌకబారు ఖద్దరు బట్టలు. ఏదో కాస్త గౌరవంగల మనిషమాత్రం అవును. ఇల్లా చెప్పాడు.

'ఎన్నికలు త్వరలో వస్తున్నాయి మనదేశంయొక్క భవిష్యత్తు అంతా మీఓటుపైనే ఆధారపడి ఉన్నది.

ఆరోజు నమీరు ప్రొద్దున్నే స్నానంచేసి ఇష్టదేవతా ప్రార్థనచేసుకొని, ఆపాళంగా బయలుదేరిపోయి మీ ఇష్టం వచ్చిన వారికి ఓటును ఇవ్వాలె.

మీరు ఏపార్టీకైనా చెందిఉండండి, మీఓటు ఎవరికైనా ఇయ్యండి. అదంతా నాకేమీ అవసరంలేదు.కాని 'ఓటుమట్టుకు ఇయ్యటం అవసరము.'

అంతానిశ్శబ్దంగా వింటూంటే ఆయన బాగా గొంతెత్తి చేతులు ఊపుతూ కళ్ళు ఎగరేస్తూ ఇల్లా ఉపన్యసించాడు,

ఒక్కొక్కప్పుడు ఒక్కఓటు తక్కువై మన నాయకుడు ఓడిపోవటం కూడా జరుగుతుంది!!

నీవు ఆవోటు ఇయ్యలేదనుకో! అప్పుడేమన్నమాట? నీవోటు లేకపోవటంవల్ల ఆ నాయకుడు ఆరోజున ఓడిపోయినాడు! నీవువెళ్ళి ఓటువేసివున్నట్లయితేఆయన గెలిచేవాడు!!

నీకు కడుపునొప్పిగావుంది. అందుకనే నీవువెళ్ళలేదు చాలా ప్రయత్నంచేశావు వెళ్లాలని! ఇంగువ మ్రింగావు ! కాని ఆపాడునొప్పి తగ్గలేదు! సాయంత్రం ఆరుగంటలదాకా బాధపడుతునే ఉంటివి!! పాపం ఏంజేస్తావ్?...

అయితేనేం !, ఆరోజు నీవు వెళ్ళకపోవటంవల్ల ఎంత ప్రమాదం జరిగిందో చూడు! ఆనాయకుడు ఆరోజున, ఖండకూ, పెట్రోలుకు, ఎన్నివందలు ఖర్చుపెట్టాడో! ఎంతశ్రమపడ్డాడో! ఒక్క వోటుతో పోయిందిగదా ! నీ వొక్కవోటు పడకపోవటంవల్లనేగదా అతడుఓడిపోయింది! అతని ధనం వ్యయం అయింది. శ్రమపడ్డాడు కానిఅంతావృధా! వృధా! నీమూలంగా వృధా!

అయితే అలాంటిఅత్యవసరమైనపనివచ్చినపుడుఇల్లాంటి కడుపునొప్పిమనకువస్తేబాధపడుతున్నా ఊరుకోవలసిందేనా?

నీవుకోర్టులో పదిగంటలకు హాజరుకావాలె. లేకపోతే ఎక్సపార్టీ అవుతుంది. కొన్ని వేలరూపాయలునష్టం. కడుపునొప్పి వస్తుంది. వెళ్ళలేవు ఏంజెయ్యాలె?'

అంతా జాగ్రత్తగా వింటున్నారు. అతడు ఉద్రిక్తుడై బల్లగుద్దుతూ ఉపన్యాసం సాగించాడు?

'ఇటువంటి సందర్భాలు అనేకం రావచ్చు! కడుపు నొప్పివల్ల నీవు ఓటుఇయ్యలేక నీనాయకుణ్ణి ఓడిస్తావా ?

ఆ నాయకుడు ప్రభుత్వంలోకివెళ్ళి ప్రజలభావిభాగ్యో దయంకోసం ఎంత పాటుపడేవాడో! దేశానికి ఎంతమేలు జరిగేదో !

కాబట్టి నీ కడుపునొప్పివల్ల భారతదేశానికి రానున్న గొప్ప భాగ్యం తకీమని ఆగిపోతుంది.

ఇలాంటి అసందర్భములైన అక్రమములైన కడుపు నొప్పులను మనం ఇకముందు ఎదుర్కొనాలిసి ఉంది.

వాటిదుర్మార్గాలను,వాటిదౌర్జన్యాలను మనం సహించ కూడదు.

ఇట్టి కడుపునొప్పులు వచ్చినవుడువెంటనేఅణగద్రొక్కి మనం మన ఓటును వినియోగించాలె.

ఓటు ఇవ్వటం మనజన్మహక్కు.దానినిఏకడుపునొప్పి గాని అడ్డుపెట్టకూడదు. మన జన్మహక్కులను మనంఅనుభ వించకుండాచేస్తున్న ఈకడుపునొప్పులనుఎదుర్కొటంఏలాగా ఆనేదే ఇప్పుడుమనభారతదేశాన్నిపీల్చిపిప్పిజేస్తున్నసమస్య

ఈసమస్య పరిష్కారానికి మనంఅంతాఏకంకావాలె! ఇది అందరినీ పీడిస్తున్నది! కాంగ్రెసు, కమ్యూనిస్టు.ముస్లిమ్ లీగు—అందరినీ పీడిస్తున్నది. జాతి, కుల, మత విచక్షణ లేకుండా అందరినీ కడుపునొప్పి బాధిస్తున్నది.

కడుపునొప్పి బాధకు గురియై, ఏమూడుసంవత్సరం లకో ఒకసారి లభించేటువంటి ఇట్టి అమూల్యమైన, అపూర్వ

మైన స్వర్ణావకాశమున పోగొట్టుకుంటానికి ఏ భారతయువకుడు ఒప్పుకుంటాడు !

ఒప్పుకోడు !

ఇట్టి నీచాతినీచమైన కడుపునొప్పులను నశింపజేయటానికి ఒకటే రాజమార్గం ఉన్నది.

అది ఏది?

ఒకేమాట ఒకేబాట ఒకేబాణము.

ఒకటే దేవుడు ! ఒకేమందు.

ఏకమేవాద్వితీయం!

ఆ ఒక్కమార్గం ఏమిటి?

ఈ ఉపన్యాసంతో శ్రోతలంతా నిస్తబ్ధులై పోయినారు ఆశ్చర్య విస్మయాలలో మునిగిపోయినారు. ఉపన్యాసకుడు గొంతు కొంచెం తగ్గించి మళ్ళీ ఇలా అన్నాడు.

'కడుపునొప్పులను నశింపజేయటానికి మార్గం చెబుతున్నాను వినండి సోదరులారా! ఈ పొట్లంలో ఉన్నచూర్ణాన్ని ఒక గ్లాసులోవేసి కాసిని వేడినీళ్ళుపోసి పుచ్చుకోవలె, వెంటనే కడుపునొప్పి మాయం అవుతుంది, ఇది సత్యం! పొట్లం వెల ఒక అణా!'

'ఈ అమ్మకం నాస్వంతలాభంకోసం కాదు.ఎన్నికలు జయప్రదంగా జరగటానికి, ఎవ్వరుగాని కడుపునొప్పివలన ఆగిపోకుండా ఉండేందుకు, అన్ని ఓట్లు పోల్ కావటానికి నేను ఈ పనిచేస్తున్నాను. భారత పుణ్యభూమికి నేను చేస్తూ ఉన్న సేవ ఇదే!'

ఆకస్మాత్తుగా అందరికీ కడుపునొప్పి వచ్చినట్లు తలా ఒక పొట్లం కొనేశారు. గాంధీజీకి జై అవే నినాదాలతో ఆ దృశ్యం ముగిసింది.

ఇంతలో బెజవాడ స్టేషన్ రావటంవల్ల అందరూ పెట్టె బేడాదింపుకొని చాలా సంతోషంతో నవ్వుకొంటూ వెళ్ళి పోయినారు. 'మధ్యాహ్న' పండితుడూ, బట్టతల ఆయనా, మెల్లకన్ను ఆయనా, అంతాకూడా సంతోషంగా దిగిపోయి నారు.

'ఇంతేగదా! ఈ ప్రపంచంలోనుంచి వెళ్ళిపోతాము సమయము వచ్చేసరికి; ఈలోపున ఉన్న స్వల్పకాలంలో, రోషాలూ కోపాలు ; అవైనా క్షణికము ! వెళ్ళిపోయే టప్పుడు అంతా మరిచిపోతాము. నవ్వుకుంటూ ఈలోకాన్ని విడిచిపోవాల్సిన రోజు ఎప్పుడో వస్తుంది మన అందరికీ, అన్నాడొక ముసలాయన.

★